## రికార్డు స్థాయిలో శ్రీవారి దర్శనం

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): గత నాలుగు శుక్రవారాల్లో తిరుమల శ్రీవారిని రికార్డుస్థాయిలో భక్తులు దర్శించుకున్నట్టు టీటీడీ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. శుక్రవారం సాధారణంగా అభిషేక సేవ కారణంగా భక్తుల దర్శన సమయం రెండు మూడు గంటలు తగ్గుతుందని పేర్కొన్నది. అయితే ప్రతి శుక్రవారం సాధారణంగా 60-65 వేలమంది శ్రీవారిని దర్శించుకుంటారని తెలిపింది. కానీ మే 23న 74,374, మే 30న 71,721, ఈనెల 6న 72,174, 13న 75,096 మంది భక్తులు దర్శించుకున్నట్టు తెలిపింది.

## 25 కాలేజీల్లో రక్తదాన శిబిరాలు

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రవ్యాప్తంగా 25 మెడికల్ కాలేజీల్లో శనివారం రక్తదాన శిబిరాలు నిర్వహించినట్టు మెడికోస్ బ్లడ్ డోనర్స్ క్లబ్ వ్యవస్థాపకులు లోకేశ్, నవనీత్ తెలిపారు. ఈ మేరకు శనివారం వారు ఓ ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని వివిధ మెడికల్ కాలేజీల్లో చదువుతున్న వైద్య విద్యార్థులు ముందుకు వచ్చి రక్తదానం చేసినట్టు పేర్కొన్నారు. మొత్తం 1050మందికిపైగా వైద్య విద్యార్థులు రక్తదానం చేశారని తెలిపారు. మెడికల్ కాలేజీల యాజమాన్యాలు, విద్యార్థుల సేవాభావానికి అభినందనలు తెలియజేసినట్టు వారు పేర్కొన్నారు.

# పత్రికా స్వేచ్ఛను హరించడమే

- కొమ్మినేని అరెస్ట్‌పై పత్రికా సంపాదకుల ఆగ్రహం
- సీఎం స్థాయి వ్యక్తులు కూడా దిగజారుతున్నారు
- అధికార పార్టీలకు అనుకూలంగా లేకుంటే వేధింపులా..?
- రౌండ్ టేబల్ సమావేశంలో పాత్రికేయుల విమర్శలు



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ


హైదరాబాద్ సిటీబ్యూరో, జూన్ 14 (నమస్తే తెలంగాణ): ప్రజాస్వామ్యానికి, పత్రికా స్వేచ్ఛకు భంగం కలిగించేలా ప్రస్తుత ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని సీనియర్ సంపాదకులు, జర్నలిస్టులు ఆందోళన వ్యక్తంచేశారు. 'ప్రజాస్వామ్యం-పత్రికా స్వేచ్ఛ' అనే అంశంపై శనివారం హైదరాబాద్‌లోని సోమాజిగూడ ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ సంపాదకులు మాట్లాడుతూ.. జర్నలిస్టులపై ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాన్ని నడిపే వ్యక్తులు అక్రమ కేసులు పెట్టి వేధిస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తులు కూడా జర్నలిస్టులపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ వ్యక్తిత్వ హననం చేస్తున్నారని మండిపడ్డారు. తమ హోదాను మరిచిపోయి దిగజారుడు వ్యాఖ్యలు చేస్తున్నారని విమర్శించారు. ఇటీవల సీనియర్ జర్నలిస్టు కొమ్మినేని శ్రీనివాసరావును అక్రమంగా అరెస్ట్ చేయడం ముమ్మాటికీ పత్రికా స్వేచ్ఛను హరించడమేనని స్పష్టం చేశారు. నలభై ఏండ్ల అనుభవం ఉన్న సీఎం చంద్రబాబునాయుడు కూడా దిగజారి ప్రవర్తించడం దారుణమని విమర్శించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకుని సామాన్యులతో జర్నలిస్టులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టించడం ఆయన బుద్ధిహీనతకు నిదర్శనమని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రభుత్వాలకు, అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలకు అనుకూలంగా పనిచేయని జర్నలిస్టులను రెండు తెలుగు రాష్ట్రాల్లో వేధింపులకు గురిచేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆది నుంచీ జర్నలిస్టులను అణచివేయాలని కొన్ని శక్తులు ప్రయత్నిస్తూనే ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులంతా ఏకమై అలాంటి శక్తుల కుయుక్తులను పటాపంచలు చేసేందుకు పటిష్ఠ కార్యాచరణ రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులపై పెట్టిన అక్రమ కేసులపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేయడం శుభపరిణామమని హర్షం వ్యక్తంచేశారు. ప్రజాస్వామ్యంలో జర్నలిస్టుల పాత్రను గుర్తించడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సంపాదకులు దేవులపల్లి అమర్, అల్లం నారాయణ, రామచంద్రమూర్తి, కే శ్రీనివాస్, దిలీప్ రెడ్డి, విజయ్‌బాబు, శైలేష్‌రెడ్డి, ఆర్ ధనుంజయ్ రెడ్డి, టంకశాల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### ప్రజలపై అన్యాయాన్ని ప్రశ్నించినందుకే అక్రమ కేసులు : రెహమాన్

ఇథనాల్ పరిశ్రమకు వ్యతిరేకంగా పోరాడుతున్న పెద్ద ధన్వాడ బాధిత రైతులకు జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నించినందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తనపై అక్రమ కేసులు పెట్టిందని సీనియర్ జర్నలిస్టు రెహమాన్ చెప్పారు. ప్రభుత్వం రైతుల భూములు లాక్కొనేందుకు బౌన్సర్లు, గూండాలతో రైతులను కొట్టించిందని ఆరోపించారు. అమాయక రైతులపై సర్కారు అకృత్యాలు సమాజానికి తెలియజేయడం జర్నలిస్టుగా తన కర్తవ్యమని స్పష్టం చేశారు. రైతులు ఆందోళనలు చేపట్టిన ప్రాంతంలో తాను లేకున్నా అక్రమంగా కేసులు పెట్టడం కాంగ్రెస్ సర్కార్ నిరంకుశత్వానికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం ఎన్ని అక్రమ కేసులు పెట్టినా ప్రజల పక్షాన నిలబడి వారి సమస్యలపై వార్తలు రాస్తూనే ఉంటామని స్పష్టంచేశారు. ప్రభుత్వ అరాచకాలను వెలుగులోకి తెస్తూ ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.

మరిన్ని వార్తలు
ntnews.com లో చూడగలరు

ఈనెల 20న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

తారాకరామ 70 ఎంఎం ఏ/సి-కాచిగూడ
ఏషియన్ సూపర్ 70 ఎంఎం ఏ/సి- బాలాపూర్
మల్లిఖార్జున 70 ఎంఎం ఏ/సి- కూకట్‌పల్లి
కోణార్క్ 70 ఎంఎం ఏ/సి- దిల్‌సుఖ్‌నగర్
ఏషియన్ జ్యోతి 70 ఎంఎం ఏ/సి-ఆర్.సి.పురం
అలంకార్ 70 ఎంఎం ఏ/సి-లంగర్‌హౌస్
అర్జున్ 70 ఎంఎం ఏ/సి-కూకట్‌పల్లి
ముకుంద్ 70 ఎంఎం ఏ/సి-మేడ్చల్

ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్
PVR ఆర్.కె - బంజారాహిల్స్
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
PVR ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
PVR నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి
PVR గలేరియా - పంజాగుట్ట
PVR పివిఆర్ - ఎర్రమంజిల్
PVR పివిఆర్ - మూసారంబాగ్
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి
PVR ఐకాన్ - హైటెక్ సిటీ
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి
PVR PRISM మాల్ - గచ్చిబౌలి
లులు మాల్ - కూకట్‌పల్లి
CCPL - మల్కాజ్‌గిరి
డి.ఎల్.ఎస్ - ఉప్పల్
మంత్రామాల్ - అత్తాపూర్
సుధ - శాలిబండ
టిఎన్ఆర్ - కొంపల్లి
ఐనాక్స్ - బంజారాహిల్స్
జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ
ఎం.పి.మాల్ - కాచిగూడ
సత్యనెక్లిస్ మాల్స్ - కవాడిగూడ
అశోక ఏ/సి - వై.జంక్షన్
ఎఎంఆర్ - మౌలాలి
ఎఎఎ ఏ/సి - అమీర్‌పేట్
ఎఎంబి - గచ్చిబౌలి
మీరజ్ సినిమాస్ - దిల్‌సుఖ్‌నగర్
మీరజ్ సినిమాస్ - ఐడిపిఎల్
మీరజ్ సినిమాస్ - చందానగర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
లక్ష్మినరసింహ - మియాపూర్
స్కైమాల్ - సనత్‌నగర్
ప్లాటినమ్ - గచ్చిబౌలి
ఎంక్యూబ్ - అత్తాపూర్
సినీ స్క్వేర్ - ఉప్పల్
ఎం.జె.ఆర్ - నారపల్లి
జిపిఆర్ - కూకట్‌పల్లి
ఏషియన్‌రాధిక - కాప్రా
సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి
లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
షా కాంప్లెక్స్ - చింతల్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్‌బినగర్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
జెపి ఏ/సి - చందానగర్

వెంకటరమణ పద్మావతి-కాచిగూడ
సాయిరంగ 70 ఎంఎం ఏ/సి-మియాపూర్
బిఆర్ హైటెక్ 70 ఎంఎం ఏ/సి-మాదాపూర్
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర 70 ఎంఎం ఏ/సి- కర్మన్‌ఘట్
భుజంగ 70 ఎంఎం ఏ/సి-జీడిమెట్ల
సుష్మ 70 ఎంఎం ఏ/సి-వనస్థలిపురం
విజేత 70 ఎంఎం ఏ/సి-బోరబండ
ప్రశాంత్ 70 ఎంఎం ఏ/సి-సికింద్రాబాద్
ఏషియన్ స్వప్న 70 ఏ/సి-కాటేదాన్
రాజ్యలక్ష్మి 70 ఎంఎం ఏ/సి-ఉప్పల్
వైజయంతి 70 ఎంఎం ఏ/సి-నాచారం
SVC ఈశ్వర్ 70 ఎంఎం ఏ/సి-అత్తాపూర్
SVC శివశక్తి 70 ఎంఎం ఏ/సి-కాప్రా
తాళ్కూరి కాంప్లెక్స్ 70 ఏ/సి- ఇసిఐఎల్
సెన్సేషన్ కాంప్లెక్స్ 70 ఏ/సి- ఖైరతాబాద్
శ్రీసాయిరాం 70 ఏ/సి- మల్కాజ్‌గిరి
శ్రీరాములు 70 ఎంఎం ఏ/సి- మూసాపేట్
గోకుల్ 70 ఎంఎం ఏ/సి- ఎర్రగడ్డ
మహాలక్ష్మి కాంప్లెక్స్-కొత్తపేట
శ్రీరమణ 70 ఎంఎం ఏ/సి- అంబర్‌పేట్
విఎల్ఎస్ శ్రీదేవి 70ఎంఎం-చిలకలగూడ
శ్రీలక్ష్మి కళామందిర్-అల్వాల్
గణేష్ 70ఎంఎం-శంషాబాద్
SVC సంగీత 70 ఎంఎం ఏ/సి-ఆర్.సి.పురం
SVC యాదగిరి 70 ఎంఎం ఏ/సి-సంతోష్‌నగర్

మరియు మీ అభిమాన థియేటర్లలో GLOBAL CINEMAS LLP RELEASE

# దేశంలో సంక్షోభ పరిస్థితులు

- ట్రంప్ చేతిలో మోదీ కీలుబొమ్మ
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు




మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

హనుమకొండ, జూన్ 14: దేశంలో, రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా సంక్షోభ పరిస్థితులు కనబడుతున్నాయని, దాన్ని కవర్ చేసేందుకు ప్రభుత్వాలు అనేక మాటలు మాట్లాడుతున్నాయని సీపీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, భద్రాద్రి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శనివారం హనుమ కొండ నక్కలగుట్టలోని హరిత కాకతీయ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మా ట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం మానవ హక్కులను ఉల్లంఘిస్తున్నదని, ఆపరేషన్ కగార్ పేరుతో కమ్యూనిస్టులను లేకుండా చేయాలని కలలు కంటుందని విమర్శించారు. 2026 మార్చి నాటికి మావోయిస్టులను అంతం చేస్తామని చెప్పడం ఒక ఫ్యూడల్, గూండా, ఫాసిస్ట్, రాక్షస పాలనకు నిదర్శనమన్నారు. ప్రశ్నించేవారంటే మోదీకి భయమని, కమ్యూనిస్టులంటే మరింత భయమనిని ఎద్దేవా చేశారు. కమ్యూనిస్టుల మృతదేహాలను చూసి కేంద్రం భయపడుతున్నదని, పోలీసుల కాల్పుల్లో చనిపోయిన నంబాల కేశవరావు మృతదేహాన్ని ఇవ్వకపోవడం దారుణమన్నారు. ట్రంప్ చేతిలో మోదీ కీలుబొమ్మ అని, అమెరికా ఏది చెపితే అది చేస్తున్నారన్నారు. డిసెంబర్ 26న ఖమ్మంలో 5 లక్షల మందితో కమ్యూనిస్టు పార్టీ వందేళ్ల సంబురాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి తమ సూచనలు, సలహాలు చేస్తామని, అయినప్పటికీ, తమ విధానం తమదే అంటే వారి కర్మకు వారే బాధ్యులవుతారన్నారు. హనుమకొండ, వరంగల్‌లో వేలాది మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని ఉన్నారని, వారికి పట్టాలు ఇచ్చి క్రమబద్ధీకరించాలని, రాష్ట్రంలో అర్హులందరినీ పార్టీలకతీతంగా, పారదర్శకంగా డబుల్ బెడ్రూం ఇండ్లు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు నేదునూరి జ్యోతి, జిల్లా కార్యదర్శి కర్రె భిక్షపతి, జిల్లా మాజీ కార్యదర్శి సిరబోయిన కరుణాకర్ పాల్గొన్నారు.

# లక్ష్మారెడ్డికి బ్లడ్‌డోనర్ మోటివేటర్ అవార్డు

గవర్నర్ చేతుల మీదుగా అందుకున్న జడ్చర్ల బీఆర్ఎస్ నేతలు



హైదరాబాద్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా అవార్డును అందుకున్న జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు

జడ్చర్ల టౌన్/మహబూబ్‌నగర్, జూన్ 14 : మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డిని అవార్డు వరించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా.. అత్యధిక స్థాయిలో రక్తదాతలకు ప్రేరణగా నిలిచిన ఆయనకు ఇండివిజివల్ హైయ్యెస్ట్ బ్లడ్ డోనర్ మోటివేటర్ అవార్డు ప్రకటించారు. శనివారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్‌లో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా లక్ష్మారెడ్డి తరపున అవార్డును జడ్చర్ల బీఆర్ఎస్ నాయకులు కోడ్గల్ యాదయ్య, ప్రణీల్‌చందర్, నాగిరెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి అందుకున్నారు. 24 ఏండ్లుగా లక్ష్మారెడ్డి తన బర్త్‌డేను పురస్కరించుకొని రక్తదాన శిబిరాలు నిర్వహిస్తుండటం.. దీంతో పెద్ద సంఖ్యలో దాతలు ముందుకొచ్చి రక్తదానం చేస్తున్నారు. ఈ క్రమంలో అత్యధిక స్థాయిలో రక్తదాతలకు ప్రేరణగా నిలిచిన ఆయనకు గుర్తింపు లభించింది. అవార్డు రావడంపై స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. అవార్డుగ్రహీత, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. రక్తదానంపై అపోహలు వీడి అందరూ రక్తదానం చేయాలని, అది ప్రాణదానంతో సమానమని సూచించారు.

### పాలమూరు బ్లడ్‌బ్యాంక్‌కు అవార్డు

మహబూబ్‌నగర్‌లోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్ ఉత్తమ సేవలకుగాను గుర్తింపు లభించింది. బెస్ట్ అవార్డును గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ చేతుల మీదుగా రెడ్‌క్రాస్ చైర్మన్ నటరాజ్‌తో పాటు సమన్వయకర్త అశ్వినీ చంద్రశేఖర్, రక్తదాత శ్రీకాంత్ యాదవ్ అందుకున్నారు. రాష్ట్రంలో 2024-25లో అత్యధిక రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేసి 7,589 యూనిట్ల రక్తాన్ని సేకరించగా.. మహబూబ్‌నగర్ రెడ్‌క్రాస్‌కు రాష్ట్రంలోనే ప్రథమ స్థానం లభించింది. కాగా 160 సార్లకుపైగా రక్తదానం చేసిన నటరాజ్‌ను గవర్నర్ ప్రత్యేకంగా అభినందించారు.

# ఆపరేషన్ 'సిందూర్'తో శత్రువుపై విజయం

- సాయుధ దళాల సమన్వయంతోనే సాధ్యం
- ప్రపంచానికి మన సత్తా చాటిచెప్పాం
- సీజీపీలో ఎయిర్ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్
- ఘనంగా ఐఏఎఫ్ గ్రాడ్యుయేట్ల పరేడ్



హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): ఆపరేషన్ 'సిందూర్'తో మన శత్రువుపై ఘన విజయం సాధించామని, సాయుధ దళాల అసాధారణ సమన్వయం వల్లే ఈ విజయం సిద్ధించిందని భారత వైమానిక దళ చీఫ్ మార్షల్ ఏపీ సింగ్ పేర్కొన్నారు. శనివారం హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో 254 మంది క్యాడెట్లకు కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్ (సీజీపీ) నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏపీ సింగ్.. ఐఏఎఫ్ గ్రాడ్యుయేట్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆపరేషన్ 'సిందూర్' మన పరాక్రమానికి నిదర్శనంగా నిలిచిందని, ఒక్క ఆపరేషన్‌తోనే శత్రువును కోలుకోలేని దెబ్బ తీశామని, దీని ద్వారా భారత వైమానిక దళం సత్తా ప్రపంచానికి తెలిసిందని చెప్పారు. పాసింగ్ ఔట్ పరేడ్‌లో పాల్గొన్నవారిలో 254 ఫ్లైట్ క్యాడెట్లు పట్టభద్రులయ్యారు. భారత నౌకాదళానికి చెందిన 9 మంది అధికారులు, తీర రక్షణ దళానికి చెందిన 7 మంది అధికారులు, మిత్రదేశానికి చెందిన ఓ ట్రెయినీ విజయవంతంగా ఫ్లయింగ్ శిక్షణ పూర్తిచేయడంతో వారికి 'వింగ్స్' ప్రదానం చేశారు. శిక్షణ సందర్భంగా వివిధ విభాగాల్లో అద్భుత ప్రతిభ కనబర్చిన అధికారులను అభినందించారు. ఫ్లయింగ్ బ్రాంచ్‌కు చెందిన ఫ్లయింగ్ ఆఫీసర్ రోహన్ కృష్ణ మూర్తికి రాష్ట్రపతి ప్లాక్, చీఫ్ ఆఫ్ ది ఎయిర్ స్టాఫ్ స్వోర్డ్ ఆఫ్ హానర్ లభించాయి. గ్రౌండ్ డ్యూటీ విభాగాల్లో ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఫ్లయింగ్ ఆఫీసర్ నిష్ఠా వైద్‌కు రాష్ట్రపతి ప్లాక్ లభించింది. పరేడ్ సందర్భంగా ఆకాశ్ గంగా స్కై డైవింగ్ టీమ్, ఎయిర్ వారియర్ డ్రిల్ టీమ్, సూర్యకిరణ్ ఏరోబాటిక్ టీమ్ అద్భుత విన్యాసాలతో అలరించాయి. పిలాటస్ పీసీ-7 ఎంకే-II, హాక్, కిరణ్ ఎంకే-I, చేతక్ తదితర శిక్షణ విమానాల ప్రదర్శన ఆకట్టుకున్నది. కార్యక్రమంలో ఎయిర్ మార్షల్ తేజీందర్ సింగ్, ఏఎఫ్ఏ కమాండెంట్ ఎయిర్ మార్షల్ పీకే వోహ్రా, పలువురు ఉన్నతాధికారులు, త్రివిధ దళాల అధికారులు, పట్టభద్రుల కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## సఫారీ టూర్‌లో పులి ప్రత్యక్షం




నాగర్‌కర్నూల్ జిల్లా నల్లమలలోని అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ ఫారెస్ట్‌లో సఫారీ పర్యాటకులకు పులి కనిపించింది. శనివారం ఫర్హాబాద్ నుంచి మొదలైన సఫారీ యాత్రలో షికార్ ఘర్ కొత్త రోడ్డు వద్ద పులి ప్రత్యక్షమవడంతో సందర్శకులు తమ ఫోన్లలో ఫొటోలు, వీడియోలు తీసుకున్నారు. సఫారీ యాత్రలో పులులు, చిరుతలు, వన్యప్రాణులు కనిపిస్తుండటంతో యాత్రకు విశేష స్పందన లభిస్తుందని అటవీశాఖ అధికారి రోహిత్ గోపిడి తెలిపారు. - అమ్రాబాద్

## ఎంపీసీ ఒకచోట.. బైపీసీ ఒకచోట

- కార్యదర్శి నిర్ణయంతో విద్యార్థుల భవిష్యత్ నాశనం
- సీవోఈలపై ప్రభుత్వం తక్షణం స్పందించాలి
- గౌలిదొడ్డి కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రుల డిమాండ్

హైదరాబాద్, జూన్ 14 (నమస్తే తెలంగాణ): సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణి అనాలోచిత నిర్ణయాలతో సీవోఈల్లోని విద్యార్థుల భవిష్యత్ నాశనమయ్యే పరిస్థితి వచ్చిందని గౌలిదొడ్డి సీవోఈ కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రుల మండిపడుతున్నారు. సీఎం, సెక్రటరీ, ప్రిన్సిపల్ సెక్రటరీ, సీఎంవోతోపాటు అసెంబ్లీ స్పీకర్‌కు సైతం విన్నవించామని వివరించారు. అయినా తమ సమస్య పరిష్కారం కాలేదని శనివారం ప్రకటన విడుదల చేశారు. గౌలిదొడ్డి ప్రీమియర్ సీవోఈ కళాశాలలో అందజేసే నీట్, జేఈఈ శిక్షణకు రాష్ట్రవ్యాప్తంగా రెండు దశల్లో ప్రవేశ పరీక్షలు నిర్వహించి, మెరిట్ సాధించిన విద్యార్థులకే అడ్మిషన్ కల్పిస్తారని వివరించారు. కానీ ఈ ఏడాది సొసైటీ సెక్రటరీ అనాలోచిత నిర్ణయాలతో అందులోని విద్యార్థుల భవిష్యత్తు అంధకారంగా మారుతున్నదని తెలిపారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఎంపీసీని ఒక దగ్గర, బైపీసీని ఒక దగ్గర వేర్వేరుగా ఏర్పాటు చేశారని తెలిపారు. అదీగాక మెరిట్ ద్వారా అడ్మిషన్ పొందిన విద్యార్థులను ఇప్పుడు వేరొక కళాశాలకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నారని వాపోయారు. మార్కులు తక్కువ వచ్చాయనే నెపంతో ఇతర కళాశాలల విద్యార్థులను పంపి వారి బంగారు భవిష్యత్‌ను నాశనం చేస్తున్నారని వివరించారు. ఈ అంశాలపై 20 రోజులుగా అనేకమందిని కలుస్తూ తమ సమస్యను విన్నవించామని, అయినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని గౌలిదొడ్డి కళాశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, విద్యార్థులను యథావిధిగా అక్కడే కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యార్థులతో కలిసి ఆమరణ నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరించారు. తమ పోరాటానికి ప్రజాస్వామ్యవాదులు, మేధావులు, విద్యార్థి సంఘ నాయకులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తిచేశారు.

నేడే చూడండి




సంధ్య 70 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
11.00, 2.00, 6.00, 9.00 PM
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

భ్రమరాంబ - కూకట్‌పల్లి 7.45,11.30,2.45, 6.30,9.45PM
అర్జున్ 70 - కూకట్‌పల్లి 8.00,11.30,2.30,6.30, 9,30
సాయిరంగ-మియాపూర్ 11.00,2.00,6.00, 9,00
కోణార్క్ 70- దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30, 6.00,9.15PM
ఏషియన్ సూపర్ - బాలాపూర్ 11.00 AM, 6.00 PM
బిఆర్ హైటెక్-మాదాపూర్ 11.00,2.15,6.00,9.15
రంగ ఏ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00PM
సుష్మ 70-వనస్థలిపురం 11.00,2.15,6.00,9.15
విజేత 70-బోరబండ 11.00,2.00,6.00,9.00
శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘట్ 11.00,2.15,6.30,9.30
సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్ 8.00AM
తాళ్కూరి కాంప్లెక్స్ - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
స్వప్న 70ఎంఎం- కాటెడాన్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ 70ఎంఎం- మేడ్చల్ 11.00,2.00,6.00,9.00
గణేష్ 70ఎంఎం- శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
ఎఎంబి - గచ్చిబౌలి 10.30, 1.35, 4.35, 7,35, 10.35
ఎఎఎ ఏ/సి - అమీర్‌పేట్ 10.40,1.30, 4.20,7.10,10.00
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 11.15 AM
సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.30,7.40,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45, 1.50, 4.20 PM
ప్లాటినమ్-గచ్చిబౌలి-11.00AM
స్కైమాల్ - సనత్‌నగర్ 12.30 PM
ఏషియన్‌రాధిక - కాప్రా 10.30,1.35,4.40,7.40,10.35
జిపిఆర్-కూకట్‌పల్లి 10.00 AM, 4.30PM
సినీప్లానెట్ ఏ/సి - కొంపల్లి 10.20,1.15,4.15,7.25,10.25
లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్ 11.30,2.40,6.30,9.40
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.30,6.15,9.30
షా కాంప్లెక్స్ - చింతల్ 11.00,2.00,6.00,9.00
జెపి ఏ/సి - చందానగర్ 10.25,1.20,4.15,7.20,10.20
సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.35,4.35,7.30,10.35
ఎంక్యూబ్-అత్తాపూర్ 10.45,1.40,4.35,7.30,10.35
సెన్సేషన్ కాంప్లెక్స్ - ఖైరతాబాద్ 11.30 AM, 2.30 PM
శ్రీసాయిరాం-మల్కాజ్‌గిరి 2.30,6.30
శ్రీరాములు - మూసాపేట్ 11.30 AM, 9.30 PM
SVC శివశక్తి 70- కాప్రా 11.30,2.30,6.30,9.30
SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.15,2.30,6.15,9.30
SVC యాదగిరి-సంతోష్‌నగర్ 11.30 AM, 2.30 PM
ఏషియన్ జ్యోతి -ఆర్.సి.పురం 11.00,2.00,6.00, 9.00
ఏషియన్ స్వప్న -కాటేదాన్ 11.15,2.15,6.00, 9.00
గణేష్ 70ఎంఎం-శంషాబాద్ 11.15,2.15,6.00,9.00
రాజ్యలక్ష్మి 70 - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
వైజయంతి- నాచారం 11.00,2.00,6.00,9.00
శ్రీరమణ 70-అంబర్‌పేట్ 11.00,2.00,6.00, 9.00
అలంకార్ 70- లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00
విఎల్ఎస్ శ్రీదేవి -చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
గోకుల్ ఏ/సి - ఎర్రగడ్డ 11.30 AM, 9.30 PM
శ్రీలక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30,2.30,6.30,9.30
విమల్ -70-బాలానగర్-8.00AM
వెంకట రమణ- కాచిగూడ-2.30PM




సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00, 2.15, 6.00, 9.15

లక్ష్మీకళ ఏ/సి - మూసాపేట్ 11.15, 2.40, 6.20, PM
ఎఎంబి - గచ్చిబౌలి 12.55, 7.05 PM
ఎఎఎ ఏ/సి - అమీర్‌పేట్ 6.55, 10.15 PM
ఎఎంఆర్ - మౌలాలి 4.00 PM
డి.ఎల్.ఎస్ - ఉప్పల్ 5.15 PM
టిఎన్ఆర్ - కొంపల్లి 4.25 PM
నెక్సస్ మాల్ - కూకట్‌పల్లి 1.45 PM